అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 230. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.31.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## ఒక్క విద్యార్థీ లేని బడులు 1,980

హైదరాబాద్.అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఒక్క విద్యార్థి కూడా లేని ప్రభుత్వ పాఠశాలలు 1,980 ఉన్నాయి. రాష్ట్రంలో 18,259 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలుంటే 1,900 స్కూళ్లు, 3,143 ప్రాథమికోన్నత పాఠశాలలుంటే 40 స్కూళ్లు, 4,704 ఉన్నత పాఠశాలలుంటే 40 స్కూళ్లలో ఒక్క విద్యార్థి కూడా లేకపోవడం గమనార్హం. రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరంలో 30,137 ప్రభుత్వ పాఠశాలల్లో 23,71,772 (38.89 శాతం) మంది విద్యార్థులు చదివారు. 11,757 ప్రయివేటు స్కూళ్లలో 37,26,220 (61.11 శాతం) మంది విద్యనభ్యసించారు. హైదరాబాద్‌లో 8,45,540 మంది విద్యార్థులు చదువుతున్నారు. వారిలో ప్రయివేటు పాఠశాలల్లో 7,26,529 (85.92 శాతం) మంది ఉన్నారు. ప్రభుత్వ బడుల్లో కేవలం 1,19,011 (14.08 శాతం) చదువుతున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 7,30,873 మంది చదువుతుంటే ప్రభుత్వ పాఠశాలల్లో 93,583 (12.80 శాతం) మంది విద్యనభ్యసిస్తున్నారు. ప్రయివేటు బడుల్లో 6,37,290 (87.20 శాతం) మంది ఉన్నారు.

## కగార్ పేరుతో విధ్వంసం

మంచిర్యాల :అమృత్ తెలంగాణ:కాంగ్రెస్, బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని, ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మారణహోమం సృష్టిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.శుక్ర వారం మంచిర్యాల జిల్లాలో పర్యటించిన ఆమె.. సీనియర్ జర్నలిస్ట్ మునీర్‌మృతిపైదిగ్భ్రాంతి వ్యక్తంచేస్తూ కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో మునీర్ ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో బీజేపీ ప్రభుత్వం దేశంలో మారణకాండ సృష్టిస్తోందన్నారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో చనిపోతే మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పకుండా అంత్యక్రియలు సైతం ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. దళిత నాయకులపై రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని, మొన్న జరిగిన సరస్వతీ పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫొటో పెట్టలేదని అన్నారు.

# అడవీ అభివృద్ధి కావాలి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మానవ మనుగడకు అడవీ, అడవితో పాటు అభివృద్ధి అవసరమని మహిళా, శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అభిప్రాయపడ్డారు. అయితే ఆదివాసీల అభ్యున్నతికి అటవీ, అభయా రణ్య చట్టాలు తరచూ ఆటంకంగా మారుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత చట్టాలను పునర్వ్య వస్థీకరిస్తేనే గిరిజనులు, ఆదివాసీలు, ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లోని ఆదివా సీల కోసం ఉద్దేశించిన పథకాల లక్ష్యాలు నెరవేరుతాయని ఆమె వివరించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో "పీఎం జన్మన్, ధర్తి అబ జనజాతీయ గ్రామీణ ఉత్కర్ష్ అభియాన్" పథకంపై సౌత్ ఈస్ట్ రాష్ట్రాల ప్రాంతీయ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులతో పాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార?ండ్, పశ్చిమ బెంగాల్, తెలంగాణ రాష్ట్రాల గిరిజన సంక్షేమశా ఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఈ పథకం కింద గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి, విద్య, వైద్యం, జీవనోపాధి, మౌలిక సదుపాయాల కల్పన కోసం 17 శాఖలను సమన్వయం చేసే ప్రయత్నం బాగుందని అభినందిం చారు. 63,843 గ్రామాలు, 5 కోట్ల మంది ఎస్టీల కోసం ఏటా రూ.15,830 కోట్లను ఖర్చు చేసేందుకు కేంద్రం ముందుకు రావడాన్ని ఆమె స్వాగతిం చారు. ఇటీవల రాష్ట్రంలో గిరిజనులు, ఆదివాసీ ప్రాంతాలు, ఏజెన్సీ ఏరియాల అభివృద్ధి కోసం పలు శాఖలతో నిర్వహించిన సమీక్షల అనుభవాన్ని ఆమె పంచుకున్నారు. గిరిజన జనాభా అధికంగా ఉన్న ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాల ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, ప్రజా సంఘాలతో చర్చించినట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలిస్తున్న చేయూతతో మైదాన ప్రాంతాల్లోని ఎస్టీలు అభివృద్ధి చెందుతున్నా%ఔ% ఆదివాసీలు, ప్రిమిటివ్ ట్రైబ్స్ అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. అక్కడ మౌలిక సదుపాయాల కల్పనకు ఆటంకంగా ఉన్న అభయారణ్య చట్టాలపై అటవీశాఖ అధికారులతో చర్చిస్తున్నా అభివృద్ధి ముందుకు సాగడం లేదని వెల్లడించారు. 1980కి ముందున్న గ్రామాల్లో అభివృద్ధికి అడ్డు చెప్పొద్దని అటవీ చట్టాలు చెబుతున్నా..కేంద్ర ప్రభుత్వం నుంచి చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్న భయంతో ఫారెస్టు అధికారులు అభివృద్ధి పనులు ముందుకు సాగనివ్వడం లేదని తెలిపారు. అభివృద్ధి వర్సెస్ అటవీ చట్టాలు అన్నట్టుగా పరిస్థితి మారిందని వివరించారు. తాను ప్రాతినిథ్యం వహిస్తున్న ములుగులో 77 శాతం అడవి ఉందనీ, అందుకే దాన్ని ట్రైబల్ క్యాపిటల్ ఆఫ్ తెలంగాణగా పిలుస్తారని చెప్పారు. అక్కడ ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన కనీసం మంచి నీటి సౌకర్యం, కనీస రోడ్లు వేయలేకపోతున్నట్టు తెలిపారు. గుడిసెల్లో ఉన్న పాఠశాలకు పక్కా భవనాలు నిర్మిద్దామనుకున్నా, అక్కడ అంగన్‌వాడీ కేంద్రాలు, ఆస్పత్రులు నిర్మిద్దామన్నా అటవీ అనుమతులు రావడం లేదని అన్నారు. దీంతో చేసేదేమి లేక తప్పనిసరి పరిస్థితుల్లో కంటైనర్ స్కూళ్లను, ఆస్పత్రులను అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపారు. అటవీ ప్రాంతాలలో తక్షణ వైద్య సహాయం అందించేందుకు నూతన ఆలోచనతో తాత్కాలిక కంటైనర్లను సమ్మక్క- సారలమ్మ తాడ్వాయి మండలంలో పోచాపుర్‌లో, వాజేడు మండలంలోని ఏడ్చర్లపల్లిలో నిర్మించినట్టు చెప్పారు. ఐటీడీఏ ఏటూరునాగారం అధికారులు సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేశారనీ, అక్కడ ఆదివాసీ గిరిజనులు ఉదయం తమ మొబైళ్లను చార్జింగ్ పెట్టుకుని..రాత్రి టార్చిలైట్లుగా వినియోగించుకుంటున్న పరిస్థితిని వివరించారు. మంచినీటి బోర్లు కూడా వేయనీయడం లేదని సీతక్క కేంద్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పట్టణాల్లో స్కై వే, హైవేలు వస్తుంటే..ఆదివాసీ గూడాల్లో కనీసం మట్టి రోడ్లు రాకపోతే సమాజంలో ఉన్న అంతరాలు ఎప్పుడు పోతాయని ఆమె ప్రశ్నించారు. అటవీ ప్రాంతాల్లో భారీ ప్రాజెక్టులకు అనుమతిలిచ్చినట్టుగానే అంతే వేగంగా అడవి బిడ్డల సదుపాయాలకు అనుమతులివ్వాలని ఆమె కోరారు. ఆదిలాబాద్‌లోని ఒక గ్రామానికి అటవీ ప్రాంతం గుండా రోడ్డు వేసేందుకు రూ.9 కోట్లు ఖర్చవుతుందని ఇంజినీర్లు అంచనా వేశారనీ, ఆ రోడ్డు వేసేందుకు రూ.76 కోట్లు పెనాల్టీ కట్టాలని అటవీ శాఖ చెబుతున్న ఇబ్బందిని ఆమె వివరించారు. ప్రతి చోటా ఇలాంటి పరిస్థితే ఉందని చెప్పారు.

10 రోజుల్లో అటవీ అధికారులతో సమావేశం : కేంద్ర గిరిజన సంక్షేమశాఖ అడిషనల్ సెక్రెటరీ మనీష్ ఠాకూర్, డైరెక్టర్ సమీదా సింగ్

కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల అధికారులతో 10 రోజుల్లో ఢిల్లీలో ఆయా రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తామని కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ సెక్రెటరీ మనీష్ ఠాకూర్, డైరెక్టర్ సమీదా సింగ్ హామీ ఇచ్చారు. అంతకుముందు వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఆయా రాష్ట్రాల ప్రతినిధులు అభివృద్ధి కార్యక్రమాలకు అటవీ, పర్యావరణ శాఖల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై చర్చించారు. ఈ సమావేశంలో సీఎస్ రామకష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనల సంక్షేమం, అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. గిరిజన ప్రభావిత ప్రాంతాల్లో తాను కలెక్టర్‌గా చేసినప్పటి అనుభవాలను వారితో పంచుకున్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే ఇండ్లు నిర్మించాలి



హుస్నాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ నిబంధనల మేరకే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో హుస్నాబాద్ మండలానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు శుక్రవారం పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్లలో హుస్నాబాద్ మండలానికి 40 ఇండ్లు మాత్రమే ఇచ్చారన్నారు. కానీ ఇప్పుడు ఏడాదికి 200 ఇండ్ల చొప్పున నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్టు తెలిపారు. పునాదులు పెద్దగా వేస్తే పైసలు రావని.. ప్రభుత్వ నిబంధనల మేరకే ఇండ్లు నిర్మించాలన్నారు. అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఒకవేళ అనర్హులకు ఇల్లు మంజూరైతే వాటిని రద్దుచేస్తామని చెప్పారు. లబ్దిదారులకు ఫ్రీ ఇసుక ట్రాక్టర్ కూపన్లు వస్తాయన్నారు. అంతేకాకుండా ఉపాధి హామీ పని కింద మరుగుదొడ్లు కూడా నిర్మించుకోవచ్చని తెలిపారు. ఇంకుడు గుంతలకు కూడా డబ్బులు ఇస్తారన్నారు. ఇండ్ల నిర్మాణానికి డబ్బులు కావాలని అనుకుంటే మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయలు రుణం ఇస్తున్నట్టు చెప్పారు.

ప్రజా సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నామన్నారు. హుస్నాబాద్ నియోజవర్గం మొత్తంలో డబుల్ రోడ్లు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లింగమూర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫలిస్తున్న ఆపరేషన్ చేయూత..



కొత్తగూడెం :అమృత్ తెలంగాణ: ప్రభుత్వం ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తున్నదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న మావోయిస్టు పార్టీకి చెందిన 17 మంది దళ సభ్యులు శుక్రవారం లొంగిపోయారని తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ''ఆపరేషన్ చేయూత'' ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటివరకు 282 మంది మావోయిస్టు దళసభ్యులు జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందుతున్నారని చెప్పారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రస్తుతం మావోయిస్టు సాయుధ దళాలు సంచరిస్తున్నట్టు తెలిపారు. సరిహద్దు గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టులకు సహకరించకూడదని తెలిపారు. ఇటీవల ములుగు జిల్లాలో 20 మంది మావోయిస్టులను అరెస్టు చేసి, వారి నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. అజ్ఞాత దళసభ్యులు, వారికి సహకరించే మిలీషియా, ఆర్పీసీ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జన జీవన స్రవంతిలో కలిసి పోవాలని, ప్రశాంతమైన జీవనం గడపాలని కోరారు. లొంగిపోయిన వారికి పునరావాస సౌకర్యాలు కల్పించేం దుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు కృషిచేస్తున్నట్టు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, 141 బెలాలియన్ అడిషనల్ కమాండెంట్ ప్రీతా, 81 బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ రవిశర్మ, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సీఐ రాజు వర్మ, ఆర్ఐ ఆపరేషన్స్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆ దెయ్యాలెవరో కవితే చెప్పాలి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కేసీఆర్ దగ్గర ఉన్న దెయ్యాలెవరో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితే చెప్పాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందనీ, కవితనే ఈ విషయం స్వయంగా చెబుతున్నారని వెల్లడించారు. కవిత ఎపిసోడ్ టీ కప్పులో తుపాన్ అని ఆయన కొట్టిపారేశారు. శుక్రవారం సచివాలయంలో మీడియాతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. దేవుడు, దెయ్యాలు ఉన్నాయంటూనే కవిత ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని గుర్తుచేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూబకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని హెచ్చరించారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో కేటీఆర్ అడిగితే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉన్నదని స్పష్టం చేశారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం నిర్ణయించదని నొక్కి చెప్పారు. ప్రభుత్వం చేతిలోనే పవర్స్ ఉంటే కేసీఆర్‌ను తొలి ముద్దాయిగా కూర్చోపెట్టి ప్రశ్నించే వాళ్లమన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ అసలైన ముద్దాయి అని పొంగులేటి చెప్పారు. కేసీఆర్, కేటీఆర్‌లు తప్పులు చేసి అడ్డంగా దొరికిపోయారనీ, దాన్ని డైవర్ట్ చేసేందుకు అబద్ధాలు ఆడుతున్నారని వివరించారు.

గుంజుకున్న భూములను స్వాధీనం చేసుకుంటాం

త్వరలో పేదలకు ఇందిరమ్మ భూములు ఇచ్చేందుకు ప్రభుత్వ సుముఖంగా ఉన్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారని గుర్తుచేశారు. ఆ తర్వాత పేదలను మోసం చేసి పెత్తందారులు, భూ స్వాములు ఆ భూములను గుంజుకున్నట్లు మంత్రి వివరించారు. గత పదేండ్లలో ఇది ఎక్కువగా జరిగిందన్నారు. అందుకే అసైన్డ్ భూములను ఎంక్వైయిరీ చేసి పేదలవా? కావా? అనేది తేల్చనున్నట్టు తెలిపారు. పేదల నుంచి పేదలకు భూమి ట్రాన్స్‌ఫర్ అయితే ఏం కాదనీ, కానీ భూ స్వాములు, కార్పొరేట్ వ్యవస్థలు, శక్తులు, సంస్థలు, భూ బకాసురులకు అసైన్డ్ భూములు ఉన్నాయని తేలితే, వెంటనే సర్కార్ స్వాధీనం చేసుకోనున్నదని స్పష్టం చేశారు. దాన్ని మిగిలిన పేద కుటుంబాలకు అందజేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టుకోగా, ఇప్పటికే 2.10 లక్షల లబ్దిదారులను ఎంపిక చేశామని అన్నారు. దీనికి అదనంగా చెంచులు, ఉప కులాలకు మరో 9,200 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయబోతున్నట్టు తెలిపారు. ఇప్పటికే అర్హుల లిస్టు ఇన్‌చార్జి మంత్రులకు చేరిందన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఇచ్చిన లిస్టును కూడా పరిగణనలోకి తీసుకున్నట్టు తెలిపారు. కేటీఆర్ మాత్రం ఎలాంటి లిస్టు ఇవ్వలేదని తెలిపారు. పార్టీలక తీతంగా పేదలకు స్కీమ్‌లు అందజేస్తామన్నారు. ఇక పైలట్ ప్రాజెక్టులో 42 వేలు ఇండ్లు టార్గెట్ పెట్టుకోగా, ఇప్పటికే 24 వేల ఇండ్లుకు పేమెంట్లు ఇచ్చామన్నారు. వీటిలో కొన్ని 15-20 రోజుల్లోనే గృహ ప్రవేశాలు చేయబోతున్నామన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక, ఇటుక ధరలు నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నదన్నారు. జిల్లా స్థాయిలో అడిషనల్ కలెక్టర్ల ఆధ్వర్యంలో కమిటీ వేశామన్నారు. ఏడాది కిందటి ధరలకే పంపిణీ చేయాలని వ్యాపారాలను ప్రభుత్వం కోరిందన్నారు. ఇక అర్బన్ ఏరియాల్లో గతంలోలా దూర ప్రాంతాల్లో ఇండ్లు నిర్మించబోమని మంత్రి పొంగులేటి తెలిపారు. జీ ప్లస్ 3, జీ ప్లస్ 4లో క్లోజ్ చేస్తామన్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 16 స్లమ్స్‌ను గుర్తించామనీ, వారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇస్తామన్నారు. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్లగొండ, ఆదిలాబాద్, మహబూబ్ నగర్, వంటి సిటీల్లోనూ ఈ పాలసీని అమలు చేస్తామన్నారు. గతంలో అర్బన్ ఏరియాల నుంచి 25 నుంచి 30 కి.మీ దూరంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారనీ, దీంతో సిటీలో ఉపాధి పొందే వారికి నష్టం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లతో దాదాపు 90 శాతం గ్రామాల్లో పేదలకు ఇండ్లు అందే అవకాశం ఉన్నదన్నారు.

భూ భారతిని నాలుగు మండలాల్లో పైలట్ మోడ్‌లో అమలు చేసి, సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. భూ భారతి ద్వారా సాదాబై నామా భూములు కాకుండా మిగతావన్నీ క్లియర్ చేస్తామన్నారు. 95 శాతం దరఖాస్తు దారులకు సమస్య పరిష్కరించబడుతుందన్నారు. ధరణిలో 9.26 లక్షల అప్లికేషన్లు వచ్చాయనీ, వీటిలో కొన్నింటికి సంబంధించి సుప్రీంకోర్టులో కేసులు ఉన్నాయన్నారు. సాధాబైనామాల్లో కొన్ని నకిలీవి ఉన్నాయని, వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సర్వే నెంబరు, రికార్డు, భూముల ప్రకారం రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఇందు కోసం ఆరు వేల సర్వేయర్లను తీసుకోబోతున్నామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఇప్పటికే ట్రైనింగ్ ప్రక్రియ జరుగుతుం దన్నారు. గ్రామాల్లో జీపీవోలు కూడా రాబోతున్నా రన్నారు. ఇక ఏఐ టెక్నాలజీ వినియోగించి రిజి స్ట్రేషన్లలో పారదర్శకతను చూపుతున్నట్టు మంత్రి వివరించారు. స్లాట్ విధానంతో కొన్ని సమస్యలకు చెక్ పెట్టొచ్చన్నారు. భూములపై ఫోరెన్సిక్ అడిట్ కూడా నిర్వహించబోతున్నట్టు మంత్రి వెల్లడించారు. దీని వలన కేవలం 15 నుంచి 20 నిమిషాల్లో రిజిస్ట్రే షన్లు పూర్తి కావడంతో పాటు వెయిటింగ్ పీరియడ్ తగ్గుతుందన్నారు. అవినీతి చేసేందుకు ఆస్కారం ఉండదన్నారు. రిజిస్ట్రేషన్ ఎందుకు కాదనేదానిపై ఉన్నతాధికారులకు వివరణ ఇచ్చేలా క్లాజ్ పొందు పరిచినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# దేశంలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం: ఐఎండి




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: బంగ్లాదేశ్‌లో ఏర్పడిన అల్పపీడనం ఉత్తర - ఈశాన్య దిశగా కదిలే అవకాశం ఉన్నందున రేపు (మే 31) అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ (ఐఎండి) శుక్రవారం తెలిపింది. రాబోయే 12 గంటల్లో అల్పపీడనం బలహీనడుతుంది. దీంతో కేరళ, కర్ణాటక తీరప్రాంతం తమినాడు ఘాట్ ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కేరళలో మే 30న భారీ వర్షాలు కురిశాయి. ఈశాన్య భారతదేశంలో రాబోయే 7 రోజుల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. మరోవైపు పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెండు క్రితం ముంబాయిలో కురిసిన భారీ వానాలకు పలు కాలనీలు నీటమునిగాయి. ఎక్కడికక్కడ నీరు నిల్వడంతో రోడ్లలన్నీ వరద నీటితో నిండి చెరువులను తలపించాయి. తాజాగా కేరళలో వానాలు దంచికొడుతున్నాయి. కక్కడ్ నది నీటి మట్టం పెరగడంతో, తీరప్రాంత నగరంలోని కొన్ని ప్రాంతాలు నీటితో నిండిపోయాయి.అంతేకాకుండా క్రమక్రమంగా నీటి ప్రవాహం పెరుగుతు రోడ్లపైకి నీరు వచ్చి చేరుతుంది. దీంతో ఆయా ప్రాంతాల్లో వాహనాదారులు రాకపోలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇప్పిటికే భారత్ వాతావరణ శాఖ రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడనున్నాయని హెచ్చరికలు జారీ చేసింది. దీంతో కేరళ ప్రభుత్వం అప్రమత్తమై..వర్ష ముప్పు ఉన్న ప్రాంతాలను అలర్ట్ చేసింది. ఆయా ప్రాంతాల ప్రభుత్వ అధికారులుసహాయక చర్యలు చేపట్టానికి ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

## ఇందిరమ్మ ఇండ్లకు 2.10లక్షల మంది ఎంపిక: మంత్రి పొంగులేటి

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఇందిరమ్మ ఇండ్లకు ఇప్పటి వరకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపికైనట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందన్నారు. "పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇండ్ల మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యాయి. సుమారు వంద ఇండ్ల గృహప్రవేశానికి సిద్ధమయ్యాయి. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు 40శాతం పేర్లు ఇవ్వనున్నాం. మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి"అని తెలిపారు.

# మంత్రి సీతక్క కలిసిన ఆడే గజేందర్



మంత్రి సీతక్కను సన్మానిస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రాష్ట్ర మంత్రి సీతక్క, అల్ ఇండియా ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షులు విక్రాంత్ భూరియ మర్యాద పూర్వకంగా కలిసిన ఆడే గజేందర్ నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చూడాలి – మంత్రి సీతక్క హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్ లో రాష్ట్ర మంత్రి డా. సీతక్క మరియు అల్ ఇండియా ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షులు విక్రాంత్ భూరియ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని తాజా రాజకీయ పరిస్థితుల పై చర్చించి, ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువవికాసం ఎంపిక పారదర్శకంగా చేయాలని ఏ ప్రభుత్వ పథకమైన నిజమైన అర్హులకు అందించే విధంగా చూడాలని మంత్రి సీతక్క సూచించారని ఆడే గజేందర్ తెలిపారు

# మాల మహానాడు రాష్ట్ర నాయకులకు ఘన సన్మానం.



మాల మహానాడు రాష్ట్ర నాయకులకు ఘన సన్మానం

నిర్మల్ జిల్లా నిర్మల్ మే 30 ( అమృత్ తెలంగాన ) మాల మహానాడు రాష్ట్ర నాయకులు చెరుకు రామచందర్, హైకోర్టు న్యాయవాది పద్మారావు శుక్రవారం రోజు నిర్మల్ కు వచ్చిన సందర్భంగా నిర్మల్ జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని బుధవార్ పేట్ మాల సంక్షేమ సంఘ భవనంలో శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా నాయకులు కుంటొల్ల వెంకటస్వామి, బత్తుల రంజిత్ కుమార్, ఎలుమల రాజేశ్వర్, బుధవారపేట్ సంఘ నాయకులు డి లక్ష్మణ్, డి సాంబయ్య, ఏ గంగాధర్, పోస్టల్ రాజేశ్వర్, ప్రభాకర్, చిన్నయ్య, ఎర్ర సాంబయ్య, బత్తుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం

రామగిరి :అమృత్ తెలంగాణ: తెలంగాణ తొలి, మలి, చివరి దశ ఉద్యమకారులు నూనె రాజేశం ముదిరాజ్ ఆయన సతీమణి మలి దశ ఉద్యమకారిని నూనె మల్లేశ్వరికి ఘనంగా సన్మానం జరిగింది. జిల్లాలోని నందన గార్డెన్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ జిల్లా ఉద్యమకారులకు ఘన సన్మానం చేశారు. అందులో భాగంగానే తెలంగాణ తొలి, మలి చివరి దశ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్ అలాగే తెలంగాణ మలిదశ తెలంగాణ ఉద్యమకారిని రామగిరి మండల అధ్యక్షురాలు నూనె మల్లేశ్వరిని శాలువాతో సన్మానించి, ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్ నల్ల మనోహర్ రెడ్డి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు దొబ్బెడ చంద్రకళ, కొండ స్వామి, పాటల సురేందర్ రెడ్డి, దామ సదయ్య, కందుల సదాశివ్, బింగి రాజు, మంథని విజయకుమార్, గోగుల రాజ రెడ్డి, మంద భాస్కర్, బి శంకర్, అనంతరెడ్డి, వేల్పుల గట్టయ్య, కె శ్రీనివాస్, కవులు కళాకారులు తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ తెలంగాణ రాష్ట్ర కమిటీలో అత్రం సుగుణ చోటు

## ఆత్రంను ఘనంగా సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



స్వీటు తిన పెడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ :సంవిధన్ బచావో ప్రోగాంకమిటీ లో ఏఐసీసీ మెంబర్ గా నియమితులైన టువంటి ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క నివాసంలో శాలువా పూల బొకేతో సన్మానించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . ఈ సందర్భంగా అభినందనలు తెలపడం జరిగింది. శ్రీకాంత్ రెడ్డి వెంట ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి, గుడిహత్నూర్ మండల అధ్యక్షులు మల్యాల కరుణాకర్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పరమేశ్వర్, అమన్ ఫౌండేషన్ చైర్మన్ అర్ఫాత్, రాహుల్,రెండ్ల రాజన్న, పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రైతుల ధర్నా...

## సంబంధిత అధికారులు హామీ ఇవ్వడంతో శాంతించిన రైతులు...

## ఇరువైపులా నిలిచిపోయిన వాహనాలు ఇబ్బంది పడ్డ ప్రయాణికులు..



రోడ్డుపై బైఠాయించిన రైతులకు నచ్చచెప్తున్న ఎస్ఐలు



జాతీయ రహదారిపై రైతుల ధర్నాతో ఎక్కడికక్కడ ఇరువైపులా నిలిచిపోయిన వాహనాలు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మే 30 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని తురాటి ఎక్స్ రోడ్ వద్ద రైతులు రోడ్డుపై ధాన్యాన్ని పోసి ధర్నా నిర్వహించారు దాదాపు గంటసేపు జాతీయ రహదారిని దిగ్బంధనం చేశారు ఎక్కడి వాహనాలు అక్కడ ఆగిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు వెంటనే తమ వరి ధాన్యాన్ని తేమ శాతం చూడకుండా కొనుగోలు చేయాలని ప్రతిరోజు పడుతున్న వర్షాలకు వడ్లు పూర్తిగా తడిసిపోతున్నాయని ప్రభుత్వం తడిసిన వడ్లను కూడా కొనుగోలు చేయాలని చెప్తుంటే రైస్ మిల్లర్లు కొనుగోలు చేయకుండా పంపిన వడ్లను తిరిగి పంపుతున్నారని వెంటనే రైతుల యొక్క ఇబ్బందులను అధికారులు పరిష్కరించాలని అప్పుడే ధర్నాను విరమిస్తామని రైతులు రోడ్డుపై బైఠాయించడంతో సంబంధిత అధికారులు అక్కడికి చేరుకొని రైతుల యొక్క సమస్యను పరిష్కరిస్తామని

హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు నర్సాపూర్ జి ఎస్ఐ సాయి కిరణ్, కుబీర్ ఎస్ఐ రవికుమార్, తమ సిబ్బందితో ధర్నా వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రైతులను అదుపు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# చలో బోరేగాం కార్యక్రమం విజయవంతం...

## వెయ్యిల సంఖ్యలో పాల్గొన్న బుద్ధిష్టులు ... బుద్ధుడు విగ్రహం ప్రతిష్టించే వరకు

## ఆందోళనలు తీవ్రతరం చేస్తాం... అంబేద్కర్ సంఘాల నాయకుల హెచ్చరిక...



రోడ్డుపై బైఠాయించిన పలు సంఘాల నాయకులు



దళిత సంఘాల నాయకులను ఓయూ విద్యార్థులను రాళ్ల బోరిగం వెళ్ళనివ్వకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసిన పోలీసులు



ఎస్పీతో మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

నిర్మల్ జిల్లా ముధోల్ మే 30 అమృత్ తెలంగాణ ముధోల్ నుండి రాళ్ల బోరిగం కు శాంతియుతంగా బయలుదేరిన అంబేద్కర్ యువజన సంఘాల నాయకులను ఓయూ విద్యార్థులను అడ్డుకున్న పోలీసులు ముధోల్ నుండి బయలుదేరిన పలు సంఘాల నాయకులను అడ్డుకోవడంతో అక్కడే ముధోల్ ప్రధాన జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు దాదాపుగా ఈ నిరసన కార్యక్రమం ఐదు గంటలపాటు సాగింది జాతీయ రహదారిపై అంబేద్కర్ ఐడియాలజి కమిటీ ఆధ్వర్యంలో అన్ని సంఘాల నాయకులు కార్యకర్తలు జాతీయ దారిని ఇరువైపులా దిగ్బంధం చేశారు అది తెలుసుకున్న పోలీసులు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల, కు సమాచారం అందించడంతో హుటాహుటిన ముధోల్ చేరుకొని జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు కార్యకర్తలతో వారి డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు అంబేద్కర్ సంఘాల నాయకులు కార్యకర్తలు తమ డిమాండ్ ఒకటేనని బుద్ధుడు విగ్రహాన్ని వెంటనే ముందు ఉన్నచోటే ప్రతిష్టించాలన్నదే తమ డిమాండ్ అని అది నెరవేరేవరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఎస్పీకి వివరించడంతో ఎస్పీ మాట్లాడుతూ తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలీసుల బంధబస్తు మధ్య పెద్ద ఎత్తున అన్ని సంఘాల నాయకులు బుద్ధిస్టులు , కార్యకర్తలు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు ప్రపంచానికే శాంతి మార్గాన్ని చూపించి నడిపించినటువంటి గౌతమ బుద్ధుని యొక్క విగ్రహాన్ని తిరిగి అదే స్థలంలో ప్రతిష్టిస్తామని అధికారులు నాయకులు అధికారికంగ ప్రకటించిన రోజే ఉద్యమాన్ని నిలిపివేద్దామని అప్పటివరకు శాంతియుతంగా పోరాడుదామని యధావిధిగా ప్రతిరోజు మనము పోరాడుతూనే ఉందామని అంబేద్కర్ ఐడియాలజీ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు

# పదవీ విరమణ చేసిన ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్

## సేవలు మరువలేనివి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఉద్యోగ విరమణ పొందిన అశోక్ కుమార్ ఆర్ అండ్ బి ఈ ఈ సన్మానిస్తున్న దృశ్యం



పంచాయతీరాజ్ ఈ ఈ శంకరయ్య బదిలీపై వెళ్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్ సన్మానిస్తున్న

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి: రోడ్లు భవనాల శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వి. అశోక్ కుమార్ సేవలు జిల్లాలో గుర్తుండిపోయేలా ఉన్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీవిరమణ ఒక సహజమైన ఘట్టమని, అయితే వారు అందించిన సేవలు మాత్రం ప్రజల మనసుల్లో నిలిచిపోతాయని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా అభివృద్ధిలో అశోక్ కుమార్ ముఖ్య భూమిక పోషించారని, జిల్లా కొత్త కలెక్టరేట్ భవనం నిర్మాణంలో కీలక పాత్ర పోషించినట్టు గుర్తుచేశారు. అలాగే జిల్లాలో నిర్వహించిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు వేదికలు సిద్ధం చేయడం, నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి చేయూతనివ్వడం ప్రశంసనీయమన్నారు. భావి జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, అశోక్ కుమార్ గారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన సేవల్ని స్మరించుకుంటూ శేష జీవితం ఆరోగ్యంగా సాగాలని కోరారు. కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన పంచాయతీ రాజ్ శాఖ ఈఈ శంకరయ్యను కూడా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, సిపిఓ జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# హిందీ టీఎల్ఎం మేళాను ప్రారంభించి తిలకించిన డిఈఓ.

## హిందీ ఉపాధ్యాయులకు ప్రతిభా పురస్కారాల అందజేత....





రిబ్బన్ కట్ చేస్తున్న డివో శ్రీనివాస్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : హిందీ టి.ఎల్.ఎం ను ఆదిలాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ . శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని హిందీ హైస్కూల్లో జరిగిన రెండో విడత ఐదు రోజుల హిందీ ఉపాధ్యాయ శిక్షణలో భాగంగా ప్రతిభ కనబరిచిన హిందీ ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాసరెడ్డి "ప్రతిభ పురస్కారాలను" అందించారు. టిఎల్ఎంలో ప్రథమ బహుమతి జైనథ్ మండల్, ద్వితీయ బహుమతి ఆదిలాబాద్ రూరల్, తృతీయ బహుమతి సత్నాల మండలాల ఉపాధ్యాయులు అందుకోగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనోపకరణాల మేళాను డీఈవో శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి హిందీ భాషకు సంబంధించిన చార్టుల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించగా ఉపాధ్యాయులు వారు తయారుచేసిన అంశాల గురించి వివరంగా వివరించారు. హిందీ భాషా సేవ సమితి ఆదిలాబాద్ జిల్లా వారు విశేష ప్రతిభ కనబరిచిన 40 మంది ఉపాధ్యాయులకు "విశిష్ట హిందీ సేవా పురస్కారాలను" డీఈవో చేతుల మీదుగా అందించారు. ఇందులో భాగంగా ప్రశంస పత్రము, గోల్డ్ మెడల్, హిందీ సాహిత్య పుస్తకాలను ఉపాధ్యాయులకు అందించడం జరిగింది. హిందీ భాషా సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ ద్రోణాలే, కార్యవర్గ సభ్యులు పొన్నారి మహేష్, రాగి సాంబన్న, ప్రధాన్ భాస్కర్, చంద్రశేఖర్ అంబేద్కర్ కోర్స్ డైరెక్టర్ టి లచ్చిరాం ,ఎస్.ఆర్.పి వై. వినాయక్, డిఆర్పీలు జాకీర్ హుస్సేన్, జావేద్ అలీ, గోమంత్ రెడ్డి, ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం..




సూర్యాపేట:అమృత్ తెలంగాణ: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గం బూర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తూ నియంతృత్వం పాలన సాగిస్తూ నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం వేసి పేద ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు. ఆపరేషన్ కగార్ పేరుతో బూటక ఎన్కౌంటర్లు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని వెంటనే మావోయిస్టులతో చర్చలు జరిపి ఆపరేషన్ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇందిర ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జూన్ 8న సిపిఐ సూర్యాపేట జిల్లా మహాసభలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు ఎల్లవుల రాములు, ఉస్తెల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# ఏకరూప దుస్తులు నాణ్యంగా తయారు చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే యూనిఫామ్లు (ఏకరూప దుస్తులు) నాణ్యంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఈద్గాం, మంజులాపూర్‌లో ఏర్పాటు చేసిన యూనిఫాం తయారీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుస్తుల కుట్టు నాణ్యతను, తయారీ విధానాన్ని సమీక్షించిన కలెక్టర్... విద్యార్థులకు ఇవ్వబోయే దుస్తులు కచ్చితంగా కొలతలకు తగినట్లుగా ఉండాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు విద్యార్థులకు యూనిఫామ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దుస్తుల తయారీదారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్... నాణ్యత విషయంలో ఏమాత్రం తేడా ఉండకూడదన్నారు. ఈ పరిశీలనలో డీఆర్‌డిఓ విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్, విద్యాశాఖ అధికారులు లింబాద్రి, ప్రవీణ్, తహసీల్దార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ మండలం బోరెగాం గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు.



జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ముధోల్ మండలం బోరెగాం గ్రామంలోని సర్వే నంబరు 249లో ఇటీవల కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు యత్నించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సమాచారాన్ని అందుకున్న రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత భూమి హద్దులను గుర్తించారు. అనంతరం ఆ అక్రమ ఆక్రమణలను తొలగిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ ఘటన నేపథ్యంలో రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని జిల్లా యంత్రాంగం నియమించింది. ప్రస్తుతం ఆ కమిటీ విచారణ కొనసాగిస్తున్నది. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా నివారించేలా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతోంది. అయితే ఈ వ్యవహారంలో కొంతమంది వ్యక్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసత్య ప్రచారాలు, పుకార్లు వ్యాప్తి చేయడానికి యత్నిస్తున్నట్లు గుర్తించబడింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, "ప్రజలు ఎవరూ అసత్య ప్రచారాలు, పుకార్లను నమ్మవద్దు. బోరెగాం గ్రామ ప్రజలందరికీ జిల్లా యంత్రాంగం పూర్తి అండగా నిలుస్తోంది. ఎక్కడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాము" అని స్పష్టం చేశారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



స్టాక్ రిజిస్టర్ ని తనిఖీ చేస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు, మందుల విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న అరుణ్ ఏజెన్సీ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని విత్తనాలు, పురుగుమందుల ప్యాకింగ్, లేబుళ్లు, అమ్మకాల రిజిస్టర్లు, నిల్వల వివరాలు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నకిలీ విత్తనాల కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిషేధించిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని, నిబంధనల్ని అతిక్రమించిన వారి మీద చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అధికారులు రెగ్యులర్‌గా దుకాణాలపై తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నకిలీ విత్తనాల సరఫరా, అమ్మకాలపై కఠినంగా చర్యలు తీసుకుని రైతుల ప్రయోజనాలను కాపాడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలో వ్యవసాయ అధికారి రాజశేఖర్, తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటగా ఇంద్రవెల్లి మండలం గిన్నేర గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా





శుక్రవారం రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లో భాగంగా మొదటిసారిగా ఇంద్రవెల్లి మండలం గిన్నేర గ్రామం లో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి , ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శాసన సభ్యులు వెడ్మ బొజ్జు తో కలసి భూమి పూజ చేసి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు. జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు మాట్లాడుతూ మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్టుగా ఒక్కొక్క మండలం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందనీ, ఈ రోజు నుండి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల ను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు మొదటి, రెండవ విడత మొత్తం 7010 ఇందులో 7010 జిల్లాకు మంజూరు అయిన 7010 ఇండ్లకు గాను 7010 మంజూరు ఆర్డర్లు లబ్దిదారులకు అందజేశారు. అదిలాబాద్ నియోజకవర్గంలో ఫేజ్-1,2 లో కలిపి 1760 ఇండ్లు, బోథ్ నియోజకవర్గంలో ఫేజ్-1,2 లో కలిపి 3259 ఇండ్లు, ఖానాపూర్ నియోజకవర్గం లో 1366 ఆసిఫాబాద్ ఫేజ్-1,2 లో కలిపి 425 ఇండ్లు . ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఇంద్రవెల్లి మండలం గిన్నర గ్రామం లో ఫేజ్- 2 11 ఇండ్ల మంజూరు కాగా 9 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వగా ముగ్గురు లబ్దిదారులు ఇళ్ల నిర్మాణానికి మార్కౌవుట్ ఇచ్చి కలెక్టర్, ఎమ్మెల్యే ల చేతులమీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఫేజ్- 2 లో 4678 . మొదటి విడతలో మొత్తం 2132 లో మార్కవుట్ 1359 బెస్మాట్ లెవెల్ 487, రూఫ్ లెవెల్ 37 . ఈ కార్యక్రమంలో mro ప్రవీణ్, ఎంపీడీవో పంచాయితి సెక్రటరి, ANC ఛైర్మెన్, drdo రవిందర్ జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ అధికారి చేయనైనది.

# క్షుద్ర మాంత్రికుడు అరెస్ట్ - ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.

క్షుద్ర పూజల పేరుతో మహిళ పట్ల అసభ్యకర ప్రవర్తన, బాధితుల ఫిర్యాదు, అరెస్ట్.

ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.

ప్రజలు అభివృద్ధి చెందిన ఆధునిక సమాజంలో మంత్ర తంత్రాలను నమ్మవద్దు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో క్షుద్ర పూజల పేరుతో మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. అనారోగ్య కారణాల వల్ల క్షుద్ర పూజలతో సమస్య తీరుతుందని బాధితులకు నమ్మబలికిన నిందితుడు అభినయ్ కుమార్. నిందితుడు మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ జిల్లాకు చెందిన సక్రాని గ్రామానికి చెందిన వ్యక్తి ఇతని తండ్రి పేరు మహారాజన్, ఆదిలాబాద్ పట్టణానికి చెందిన బాధితులకు క్షుద్ర పూజల వల్ల అనారోగ్య సమస్యలు తీరుతుందని నమ్మబలికి గదిలో మహిళ ను ఒంటరిగా ఉంచి, కుటుంబ సభ్యులను బయటకు పంపించి నాడు, తదుపరి మహిళ కేకలు వినబడిన వెంటనే కుటుంబ సభ్యులు లోపలికి వెళ్లిన సందర్భంలో మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కారణంగా కుటుంబ సభ్యులు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా. నిందితుడు అభినయ్ కుమార్ పై ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇట్టి వివరాలను ఈరోజు సాయంత్రం ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి వివరించారు. ప్రజలు ఆధునిక సమాజంలో మంత్ర తంత్రాలను నమ్మవద్దని ఎలాంటి సమస్యలు ఉన్న వైద్య సదుపాయాన్ని తీసుకోవాల్సిందిగా మనవి చేశారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చెందిన ఈ కాలంలో మంత్రాలను బాబాలను నమ్మవద్దని తెలిపారు. వైద్యం అభివృద్ధి చెందిన భారతదేశంలో అన్ని సమస్యలకు సరైన మార్గం లభిస్తుందని వైద్యం ద్వారా వీలైనంతవరకు సమస్యల పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా బాబాల మరియు మంత్ర తంత్రాల ద్వారా సమస్యల పరిష్కారం కాదని స్పష్టం చేశారు. ప్రజలందరూ వాటిని నమ్మవద్దని సూచించారు.

# కేసుల నమోదులో ఎలాంటి జాప్యం వహించరాదు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

జిల్లాలో వర్షాల దృష్ట్యా సిబ్బంది పోలీస్ స్టేషన్లో అందుబాటులో ఉండాలి.

నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి .

బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను పకడ్బందీగా నిర్వహించాలి.

అక్రమ రిజిస్ట్రేషన్లు, అమాయకులను మోసం చేసే భూ బకాసురులతో కఠినంగా వ్యవహరించాలి.

జిల్లాలో గంజాయి,గుడుంబా, గంబ్లింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలి.

విలేజ్ పోలీస్ ఆఫీసర్ ప్రతి గ్రామీణ సందర్శిస్తూ పోలీసు సేవల పై అవగాహన కల్పించాలి.

నమోదైన ప్రతి ఒక్క కేసు దర్యాప్తు క్షుణ్ణంగా పరిశీలన

ప్రతిభ కనపరిచిన 45 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహన.

ఆదిలాబాద్ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతి నిధి : జిల్లాలో గత నెలలో జరిగిన నేరాలపై మరియు గతంలో జరిగిన కేసుల వివరాలు వాటి పురోగతిని తెలుసుకునేందుకు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు గల సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి అధ్యక్షతన ఆదిలాబాద్ సబ్ డివిజనల్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల తో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, కేసుల నమోదు లో ఎలాంటి జాప్యం వహించకుండా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్క కేసు దర్యాప్తు వివరాలను సంబంధిత పోలీసు అధికారులకు అడిగి క్షుణ్ణంగా పరిశీలించారు. రానున్నది వర్షాకాలం ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్క సిబ్బంది అప్రమత్తమై పోలీస్ స్టేషన్ నందు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసు వాహనాలలో అత్యవసర సామాగ్రిని కలిగి ఉండాలని, వాగులు వంకలు బ్రిడ్జిలను దాటి ప్రవహిస్తున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాగులు బ్రిడ్జిలపై కల్వర్టులపై పొంగినప్పుడు పోలీసు సిబ్బంది ఏర్పాటుచేసి జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా రైతులు మోసపోకుండా నకిలీ విత్తనాలను చలామణిలో లేకుండా కఠినమైన చర్యలను తీసుకోవాలని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలను గుర్తింపు పొందిన దుకాణ యజమానుల వద్ద పొందాలని ప్యాకెట్లపై సరైన లేబుల్, విత్తనం యొక్క తయారీ తేదీ, ఎక్స్పైరీ తేదీ పూర్తి వివరాలను కలిగి ఉండి దుకాణ యజమాని వద్ద బిల్లు గ్రహించాలని సూచించారు. రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ పశువుల రవాణా జరగకుండా చూడాలని, ఏర్పాటు చేసిన చెక్ పోస్టను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. సరైన పత్రాలు, అనుమతులు లేకుండా పశువుల రవాణా జరగకుండా ఆపాలని తెలిపారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ పోలీసు మీకోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ, విలేజ్ పోలీస్ ఆఫీసర్ యొక్క ఆవశ్యకత పై వివరణ ఇవ్వాలి. ఎలాంటి సమాచారమైనా డయల్ 100 లేదా విపిఓ కు సంప్రదించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ యొక్క నంబరు, సంబంధిత ఎస్సై సీఐ నెంబర్లను గోడలపై చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. డాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, ప్రతి ధాబాలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. రానున్న లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పెండింగ్లోను కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించే దిశగా కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా మండలాల పరిధిలో గంజాయి సాగు, వాడకం, వర్తకం లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు గ్యాంబ్లింగ్, గుడుంబా లాంటివి జరగకుండా గస్తీ నిర్వహించాలని సూచించారు. సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి రికార్డుల మైంటెనెన్స్, స్టేషన్ రైటర్స్, క్రైమ్ రైటర్స్ లలో మరింత నైపుణ్యం పెంపొందించే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. అమాయక ప్రజలను మోసం చేసి రిజిస్ట్రేషన్లు చేసుకునే వారిపై, అధిక వడ్డీలు వసూలు చేసి ప్రజల రక్తాన్ని పిండే వడ్డీ వ్యాపారస్తులపై, డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసి మోసం చేసి స్థలాలను కబ్జా చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేర సమీక్ష సమావేశంలో గత నెలలో జరిగిన మోసాలు నేరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకుని కేసుల నమోదు, దర్యాప్తు, పరిశోధనపై సూచనలు చేశారు.

# జిల్లా యువజన వేసవి క్రీడా శిక్షణా శిబిరము



భువనగిరి : అమృత్ తెలంగాణ: 30వ రోజు రాష్ట్ర క్రీడా యువజన, క్రీడల ఆద్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఖో-ఖో వేసవి క్రీడా ఉచిత శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ క్యాంపు లో పాల్గొన్న 120 మంది క్రీడాకారులకు క్రీడ సామాగ్రి క్యారం చెస్ వాలీబాల్ రింగ్ బాల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కే టీం సభ్యుడు అయిన బాత్కా అశోక్,అరవింద్, రఫిక్, నవీన్, ఇంద్రయ్య, వెంకటేష్, బాలకృష్ణ ఈ కార్యక్రమనికి దాత సామాజికవేత్త డాక్టర్ ర్యాకల కల శ్రీనివాస్ క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. క్యాంపు నిర్వహణ అధికారి (కోచ్) పిట్టల అంజయ్య, శ్రీశైలం నవీన్ సాయినాథ్, వర్షిత, గణేష్, నవీన్ గ్రామ యువత పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమణలపై జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు



ముధోల్ :అమృత్ తెలంగాణ: ముధోల్ మండలం బోరిగాం గ్రామంలోని సర్వే నంబరు 249లో ఇటీవల కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు యత్నించిన విషయం వెలుగులోకి రావటంతో ఈ సమాచారాన్ని అందుకున్న రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత భూమి హద్దులను గుర్తించటం జరిగింది. అని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఒక్క ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆక్రమణలను తొలగిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. బోరిగాం ఘటన నేపథ్యంలో రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని జిల్లా యంత్రాంగం నియమించిందిని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం ఆ కమిటీ విచారణ కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా నివారించేలా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. అయితే ఈ వ్యవహారంలో కొంతమంది వ్యక్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసత్య ప్రచారాలు, పుకార్లు వ్యాప్తి చేయడానికి యత్నిస్తున్నట్లు గుర్తించిన్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఎవరు అసత్య ప్రచారాలు, పుకార్లను నమ్మవద్దుఅని కలెక్టర్ కోరారు.బోరిగాం గ్రామ ప్రజలందరికీ జిల్లా యంత్రాంగం పూర్తి అండగా నిలుస్తోందని తెలిపారు. ఎక్కడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ప్రకటనలో స్పష్టం చేశారు.

# గల్ఫ్ కార్మికులకు అండగా రేవంత్ రెడ్డి సర్కార్..

వేములవాడ :అమృత్ తెలంగాణ: గల్ఫ్ కార్మికులకు రేవంత్ రెడ్డి సర్కార్ అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఖతార్ వెళ్లిన ప్రభుత్వా విప్ ఆది శ్రీనివాస్ కు ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్ శుక్రవారం ఖతర్ లోని లేబర్ క్యాంప్ లను సందర్శిస్తూ లేబర్ల బాధలు, కష్టాలు తెలుసుకొని వారికి ఆత్మ స్థైర్యాన్ని, మనో నిబ్బారాన్ని నింపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో గల్ఫ్ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను గల్ఫ్ కార్మికులకు వివరించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ లో మరణించిన కార్మిక కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేసియా, ప్రవాసి ప్రజావాణి, గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో ప్రాధాన్యత, గల్ఫ్ సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన గల్ఫ్ అడ్వైజరీ కమిటీ గురించి వివరిస్తూ వారు ఇచ్చిన సూచనలు విని ఇంకా చేయాల్సిన విషయాలను రేవంత్ రెడ్డి తో మాట్లాడి గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ ఇప్పుడు పెట్టబోయే సమావేశం లో చర్చించి దాన్ని ప్రభుత్వ హయంలో అమలు చేసే విధంగా చూస్తానని వారు చెప్పారు. గల్ఫ్ లో పనిచేసే ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వారి వెంట టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గుగ్గిళ్ళ రవి గౌడ్,టీపీసీసీ ఖతర్ కన్వీనర్ నిజామోద్దీన్ ఖాజా,



తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ ఫౌండర్ మెంబర్లు శంకర్ గౌడ్, ఎల్లన్న తల్లపెల్లి, వెంకటేష్, ఎల్లన్న మండపెల్లి, గడ్డి రాజు, చింతకుంట మహేందర్, తేలు నరేష్, భూమేష్, నాగేష్, శేఖర్ తో పాటు తదితరులు ఉన్నారు.

# మూఢ నమ్మకాలు విడనాడండి..




దామరచర్ల : అమృత్ తెలంగాణ: మనిషి మనుగడకు ఆహారపు అలవాట్లు ప్రధాన కారణమని, ఆహారపు అలవాట్లు మార్చుకుంటే ఆయుః ప్రమాణాన్ని పెంచుకొనే అవకాశం ఉందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కోలా శ్రీనివాస్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి అన్నారు. దామరచర్ల మండలం లోని బొల్లిగుట్ట తండా గ్రామం లో ఉపాధి హామీ పనులు చేసే వారి వద్దకు శుక్రవారం వెళ్లి ఆరోగ్య విషయాలు చెబుతూ, ఉపాధి హామీ పనుల నాణ్యత పెంచాలని, వేసవి దృష్టిలో ఉంచుకొని వీలయినంత వరకు ఉదయం తొందరగా వెళ్లి పనులు చేసుకొని ఎండ సమయానికి ముగించుకోవాలని సూచించారు. అదే విధంగా పక్షవాతము, మూర్ఛలు, బీపీ, షుగర్ వ్యాధి ఉన్న నిరుపేదలకు మిర్యాలగూడ హౌసింగ్ బోర్డు లోని నవ జ్యోతి ఇంగ్లిష్ మీడియం స్కూల్ నందు ప్రముఖ నరాల వైద్యులు గోపాలం శివన్నారాయణ చే పరీక్షించి, రోగినుండి నెలకు 75 రూపాయలు, నాలుగు నెలలకు కలిపి 300 రూపాయలు నామమాత్రంగా తీసుకొని దాతల సహకారం తో 4 నెలలకు వారికి అవసరమయ్యే మందులు అందజేస్తున్నామని, ఇట్టి అవకాశాన్ని ఉపయోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు పారెపల్లి సత్యనారాయణ రావు, పాధురి రమణా రెడ్డి మాట్లాడుతూ వంట నూనెల వాడకం ప్రతీ నెల బాగా పెరుగుతుందని, మార్కెట్ లో దొరికే నూనెలకన్నా, వేరు శనగలు నువ్వులు, కుసుమలు, కొబ్బరి వంటి వాటిని గానుగలలో ఆడించి తీసిన నూనెలు వాడాలని, వంటకు అల్యూమినియం పాత్రలు వాడినట్లయితే అవి కరిగి మనం తినే ఆహారం లోకి వెళ్లి ఆరోగ్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉన్నందున స్టీలు, ఇనుప పాత్రలు వంటకు ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూనేమూఢ నమ్మకాలను వదిలి వేయాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ గణేష్ మాట్లాడుతూ కృత్రిమ శీతల పానీయలు అయిన కూల్ డ్రింక్స్ ఎక్కువ కాలం నిల్వ ఉండటానికి, తియ్య ధనం కోసం దానిలో రసాయన పాదర్ధాలు వాడుతున్నారని వాటిని తాగడం వలన అల్సర్ లు, కాలేయ సంభతిత రోగాలు వచ్చే అవకాశం ఉందని వాటిని త్రాగడం మానివేసి సహజ పానియాలు అయిన పళ్ళ రసాలు, మజ్జిగ, షర్బత్ వంటి వాటిని సేవించాలని, విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ ఆస్పత్రులలో రక్త పరీక్షలు చేయించుకొని తమ ఆధాయాన్ని ఆధా చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంచే గుర్తించ బడిన జెనరిక్ మందులను వాడాలని, వాణిజ్య ప్రకటనలు చూసి మోసపోవద్దని, వేసవి కాలం దృష్ట్యా సాధ్యమైనంత వరకు ఎండ రాకముందే ఆరుబయట పనులు ముగించుకొని, వీలయినంత వరకు ఎక్కువ నీటిని తీసుకొని వడ దెబ్బ ప్రమాదానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి స్కూల్ అసిస్టెంట్ భైరం శేఖర్, పంచాయతీ కార్యదర్శి సాయి, ఫీల్డ్ అసిస్టెంట్ లాలు ఉపాధి హామీ పథకం సేవకులు పాల్గొన్నారు.




# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!



ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్ధం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు!

నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. స్వర్గంలోరంభ– ఊర్వశి– మేనక లను కొట్టే అందగత్తెలున్నారా? ఇంద్రుని కుమార్తెల అందచందాల సమ్మోహనానికి గురి కాని మగాడున్నాడా? .. కానీ ఇప్పుడు ఆ అభిప్రాయం మార్చుకుంటారు. ఇదిగో ఇక్కడ ఆ ముగ్గురిని తలదన్నే అప్సరస ప్రత్యక్షమైంది. ఒకే ఒక్క లుక్కు చాలు.. అల్ట్రా బ్యూటీ ముందు పోటీపడలేక రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు. పోటీ నుంచి నిరభ్యంతరంగా తప్పుకుంటారు. భారతీయ సినీపరిశ్రమలో దశాబ్ద కాలంగా హవా సాగిస్తున్న మొరాకో బ్యూటీ నోరా ఫతేహి దేవతా సుందరి రూపంతో కుర్రకారు గుండెల్లో నిదురిస్తోంది. మతి చెడే అందంతో కవ్వించడంలోనే కాదు.. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో హృదయాలను



గెలుచుకుంది. నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. ప్రఖ్యాత బ్రైడ్స్ టుడే కవర్ పేజీ కోసం నోరా ఫోజులు గుబులు రేకెత్తిస్తున్నాయి. ఈ భామ వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నుదుటిన పాపిడిబొట్టు.. నల్లని కాటుక కళ్లు.. మెడలో వెండి హారం.. చూడగానే భారతీయ ట్రెడిషన్ ని ఎలివేట్ చేస్తుంటే, జడలో పది మూరల మల్ల చెండు సువాసనలు కుర్రకారును మత్తులోకి దించుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే...లారెన్స్ మాస్టార్ కాంచన చిత్రంలో నోరా ఫతేహి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా తాజా అప్ డేట్ తెలియాల్సి ఉంది. మరోవైపు రియాలిటీ షోల జడ్జిగాను నోరా పాపులరైంది.

# కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ

ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్ది తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# సారీలో సెగలు పుట్టిస్తోన్న షామా సికిందర్!



బాలీవుడ్ టెంప్టింగ్ సంచలనం షామా సింకిందర్ హాట్ షో గురించి చెప్పాల్సిన పనిలేదు. నిక్కరేసినా..బికిని వేసినా..అందమైన చీర కట్టినా తనదైన మార్క్ ఎలివేషన్ తప్పనిసరి. చేతిలో సినిమాలు లేకపోయినా నెట్టింట క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుందంటే? తనలో ఆ గ్లామర్ సీక్రెట్ అన్నదే కారణం. అందాల భామల్లో షామా షో మరింత ప్రత్యేకం. తనలో ఆ క్వాలిటీనే మిగతా భాలల నుంచి వేరు చేస్తుంది. యువత సహా పండు ముసలి వరకూ షామా హాట్ షోకి ఫ్లాట్ అయిపోవాల్సిందే. తాజాగా అమ్మడు మరోసారి సంప్రదాయ చీరకట్టులోనే చుక్కలు చూపిస్తుంది. ఇదిగో ఇక్కడిలా గులాబీ వర్ణం పువ్వుల డిజైన్ చీర మ్యాచింగ్ రవిక ధరించి వావ్ అనిపిపస్తుంది. చీరందమంతా షామా అందాల్లోనే దాగి ఉందా? అని ఆశ్చర్యం తప్పదు. సిగ్గులొలకబోస్తూ రెండు కళ్లు మూసుకుని పెదాలపై నవ్వుతో కుర్రాళ్లని అలా తొంగి చూసేలా చేయడం లేదు! ఒక ఫోటోలో అమ్మడి చెవులీలు హైలైట్ అని చెప్పాలి. డిజైన్ దిద్దులు అమ్మడి అందాన్ని మరింత ఫోకస్ చేస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే షామాలో సిసలైన అందాలు మరో ఎత్తుగా నిలుస్తున్నాయి. పైటలా సైడేసి అందాలు విందు చేసేసింది. షోల్డర్ లెస్ బ్లౌజ్ లో షామా ఎద అందాలు ఓ రేంజ్ లో మంటలు పుట్టిస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com